తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం
26 జూన్ 2026

పేజీలు : 8




## జీడీకే.2వ గని పరిశీలించిన
# డీడీఎంఎస్ అధికారులు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి ఆర్‌జీ–1 ఏరియా పరిధిలోని జీడీకే–2వ భూగర్భ గనిలో డిడిఎంఎస్ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ) అధికారులు సాధారణ పరిశీలన (జనరల్ ఇన్‌స్పెక్షన్) నిర్వహించారు. సెకండ్ షిఫ్ట్ రిలే–బిలో జరిగిన ఈ పరిశీలనలో గనిలో అమలు చేస్తున్న రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు,సాంకేతిక నిర్వహణ విధానాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డైరెక్టరేట్ మైన్స్ సేఫ్టీ సాగేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ దీపక్ కుమార్ ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మెకానికల్ కౌశిక్ సేన్‌గుప్తా గనిలోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. జీడీకే సిఎం (నంబర్ 2,2ఏ అండ్ ఓసీ.5) అండర్‌గ్రౌండ్ సెక్షన్‌లోని జీడీకే.2 ఇంక్లయిన్ వద్ద జనరల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించడంతో పాటు, మైన్ ప్లాన్లు, మైన్ డిస్ట్రిక్ట్ ప్లాన్లు, సర్ఫేస్ మాన్ రైడింగ్ స్టేషన్, అండర్‌గ్రౌండ్ ఎస్‌ఎస్14/2 ప్యానల్‌ను సవివరంగా పరిశీలించారు. ఈ పరిశీలన సందర్భంగా గనిలో అమలు చేస్తున్న భద్రతా చర్యలపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, భవిష్యత్తులో మరింత మెరుగైన భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ–1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్‌కుమార్,మల్లారపు మల్లయ్య, ఏజెంట్ డి. రమేష్, గ్రూప్ ఇంజనీర్ పి. రమేష్, మేనేజర్ (స్టాట్యుటరీ) డి. రమేష్‌బాబు, మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్.కె. అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, పిట్ ఇంజనీర్ కే. మల్లేశం, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్ ఎస్. హరీష్, దొంత వెంకటేశ్వర్లు, రావుల దామోదర్,వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ (మైనింగ్) పి. రవి పాల్గొన్నారు.

# డ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉండాలి

**○పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి ○ గంజాయి, మత్తు పదార్థాల రహిత తెలంగాణలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం ○విద్య, క్రమశిక్షణ, లక్ష్యసాధనపై దృష్టి సారించాలి..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్, గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గోదావరిఖనిలోని ఉప్పర సంఘం ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా వ్యసనాలు, ఇతర అనారోగ్యకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్నపాటి ఆసక్తి లేదా కుతూహలం కారణంగా వ్యసనాలకు లోనైతే భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు విద్యపై దృష్టి సారించి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం యువతకు అనేక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షిస్తూ విద్యను అందిస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లు, సోషల్ మీడియాను అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. అధికంగా సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల




విద్యార్థుల దృష్టి చదువుల నుంచి మరలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ లేకుండా కొంత సమయం కూడా ఉండలేని పరిస్థితి వ్యసనానికి సంకేతమని అన్నారు. డ్రగ్స్ మాదిరిగానే సెల్‌ఫోన్, సోషల్ మీడియా వ్యసనాలు కూడా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. సోషల్ మీడియా రీల్స్, అనవసర చాటింగ్ వంటి వాటిపై సమయాన్ని వృథా చేయకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి తల్లిదండ్రులు గర్వపడేలా తమ భవిష్యత్తును తీర్చిదిద్దు కోవాలని, అనవసర ఆకర్షణలు, వ్యసనాలకు దూరంగా ఉండా లని హితవు పలికారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థి



# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

- ○ ఎఫ్ఆర్ఎస్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశం
- ○ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు
- ○ జూలై 1న తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సూచనలు స్వీకరించాలి
- ○ సీపీడీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,జూన్ 25(జనంసాక్షి) :**
జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీపీడీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఎఫ్ఆర్ఎస్ (ఖీ=ూ) ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే ప్రతి చిన్నారికి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు,



బాలింతలకు పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. గర్భిణీ మహిళలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి అక్కడే భోజనం చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వారికి పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించి మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బాలింతలకు కూడా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు,

మిగతా 2లో



## కామారెడ్డిలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**కామారెడ్డి ప్రతినిధిజూన్ 25 (జనం సాక్షి):**
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వి. గిరి తో కలిసి పట్టణంలోని కిసాన్ అగ్రి మార్ట్ ఎరువుల దుకాణాన్ని, గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, మిగిలిన స్టాక్ వివరాలను వెంటనే సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని డీలర్‌కు ఆదేశించారు. ఎరువుల విక్రయాలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి యూరియా లభ్యత, బుకింగ్ యాప్ వినియోగంపై ఆరా తీశారు. యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. ఎరువుల నిల్వలు,సరఫరా, విక్రయాల పై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# విత్తన మేళాలో విత్తనాల పంపిణీ..

## నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి: ఎంఏఓ కిషన్

**పెద్ద కొడప్గల్ జూన్ 25 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళా కార్యక్రమంలో భాగంగా గురువారం రైతులకు ఉచిత పెసర్లు, కందుల బ్యాగులు పంపిణీ చేశారు. ఆధునిక సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం రైతులకు ఉచితంగా 4 కిలోల బరువు కలిగిన 120 కందుల బ్యాగులు, 3 కిలోల బరువు కలిగిన 47 పెసర బ్యాగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రోజా, ఉత్తమ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శామప్ప, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వినోద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు ఉన్నారు.

# అట్టహాసంగా సాగిన కుర్నాపల్లి ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

**ఎడపల్లి, జూన్ 25 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం గురువారం ఎండోమెంట్ అధికారులు, కాంగ్రెస్ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో అట్టహాసంగా కొనసాగింది. ఈ మేరకు శ్రీ ఉమామహేశ్వర ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల చంద్రశేఖర్ రెడ్డితో పాటు కమిటీ సభ్యులుగా కాట్నపల్లి రమేష్ గౌడ్, కొండ మొగులయ్య, నేరేడు అంజయ్య, స్వరూపలచే ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రామ్మోహన్ లు నూతన చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ముందుగా ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన చైర్మన్ దంపతులు, కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న ఉమామహేశ్వర స్వామి ఆలయ ట్రస్టు నియామకం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చొరవతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కోసం తమ వంతుగా పూర్తి సహకారం అందుతుందని అయితే నూతన కమిటీ ఆలయ అభివృద్ధితోపాటు భక్తుల కోసం పలు సౌకర్యాలను కల్పించి మంచి పేరు తీసుకుని రావాలని పులి శ్రీనివాస్ రావు కోరారు. అనంతరం నూతన కమిటీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా అందించిన బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి అందుకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రామ్మోహన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజయ్, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల సమిష్టి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా చర్యలు తీసుకుంటానని కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, ఐటీ సాయిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గంగాధర్, ఎజాజ్, అనిల్ రెడ్డి, విఠల్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

## ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్



**కరీంనగర్ అర్బన్, జూన్ 25 (జనంసాక్షి) :**
గురువారం రోజున హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కరీంనగర్ అర్బన్ లోని ఓల్డ్ హై స్కూల్ లో 25 ప్రభుత్వ సెక్టార్ పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి లో మంచి మార్కులు సాధించిన 42 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ముఖ్య అతిథిగా వచ్చినటువంటి జిల్లా విద్యాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రతిభ ను కొనసాగించాలని, మీరందరూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో జాయిన్ కావాలని, ఒక ప్పటి పరిస్థితులుగా, కాకుండా నేడు అన్ని జూని యర్ కాలేజీలో సబ్జెక్టు వైజ్ లెక్చరర్స్, వసతులు ఉన్నాయని, ప్రభుత్వ కళా శాలలో మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అంది స్తుందని ప్రతి విద్యార్థి మరొక విద్యార్థిని ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో అడ్మిషన్ అగుటకు తోడ్పడాలని డీఈఓ తెలుపుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవ త్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం, టాలెంట్ టెస్టులు నిర్వ హించి బహుమతులు ఇవ్వడం, పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డ్స్ అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వసుంధర, జిల్లా సైన్స్ ఆఫీసర్ సిహెచ్ జైపాల్ రెడ్డి, కార్య క్రమానికి పూర్తిగా సహకరిం చిన ఉపాధ్యాయులు టి.లింగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, కరీంనగర్ అర్బన్ లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రతిభ చూపి న విద్యార్థుల తల్లిదండ్రులు, రిటైర్డ్ హెచ్ఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎడపల్లి మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ

**ఎడపల్లి, జూన్ 25 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులచే పాఠశాల నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా యాంటీ డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ బస్టాండ్ వద్ద బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో పాల్గొన్న బోధన్ ఉపసర్పంచులు

**బోధన్, జూన్ 25 ( జనంసాక్షి ) :**
హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ లో భాగంగా గురువారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ లో నిర్వహించిన ధర్నాలో బోధన్, సాలూర ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని రోజులా నుండి వస్తున్న ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు అనే విషయన్ని ప్రభుత్వం స్పష్టతా ఇవ్వాలన్నారు. ఉప సర్పంచులకు 2018 లోనే పంచాయతీ రాజ్ చట్టం కల్పించిన హక్కు అని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం చెక్కు పవర్ రద్దు చేయాలనే ఆలోచన ఉంటే ఎన్నికలకు ముందే ప్రకటన చేసి ఎలక్షన్ పెట్టాల్సిందన్నారు. పంచాయతీరాజ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని తప్పు దోవ పట్టించి ఉపసర్పంచులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఉప సర్పంచ్ లకు మరియు వార్డు మెంబెర్స్ కు గౌరవ వేతనం కల్పించాలని, గ్రామ పంచాయతీ చేసే తీర్మానంలో ఉప సర్పంచ్ లకు సంతకం కల్పించాలని, వార్డులలో జరిగే అభివృద్ధి పనిలో ఆ వార్డుకు సంభందించిన వార్డు సభ్యుని పేరు రాయాలని, అలాగే గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసే శిలాఫలకాలలో ఉప సర్పంచ్ పేరు తప్పని సరిగా రాసే విదంగా వెసులుబాటు కల్పించాలన్నారు. ఉప సర్పంచ్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు.

# మార్కెట్ కమిటీ చైర్మెన్ కు ఆత్మీయ సన్మానం

**బోధన్, జూన్ 25 ( జనంసాక్షి ) :**
బోధన్ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీల శంకర్ ను గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్పోరేషన్ సభ్యులు గడుగు గంగాధర్ తన నివాసంలో ఆత్మీయ సన్మానం చేశారు. బోధన్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా రైతులకు ఉత్తమ సేవలు అందించి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని గడుగు గంగాధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, డిస్కో సాయిలు, లింబూరు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.





# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన బోధన్ ఆర్డీవో విజయ కుమారి

**బోధన్, జూన్ 25 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలో ఎస్ఐఆర్ ప్రక్రియను గురువారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫార్మ్ లను బూత్ ల వారిగా ఓటర్లకు అందజేసే ప్రక్రియలో 6వ వార్డులో బిఎల్ఓల మ్యాపింగ్ ప్రక్రియను బోధన్ తహసీల్దార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో విజయ కుమారి మొబైల్ యాప్ లో ఒక కుటుంబానికి చెందిన వోటర్ మ్యాపింగ్ ప్రక్రియను తమ సమక్షంలో పూర్తి చేసి, సదరు కుటుంబానికి ఎన్యూమరేషన్ ఫార్మ్ లను అందించారు.



## కొత్తగట్టులో ఉగ్ర నరసింహ స్వామి త్రయాన్హిక బ్రహ్మోత్సవాలు

**శంకరపట్నం జూన్ 25 జనంసాక్షి,**
శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో వెలసిన శ్రీ భూనిలా సమేత మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయ క్షేత్రపాలకుడైన ఆదిలక్ష్మి సమేత ఉగ్ర నరసింహ స్వామి వారి త్రయాన్హిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి నుంచి త్రయోదశి వరకు కొనసాగనున్నాయి. ఉదయం సుప్రభాత సేవ, నిత్యారాధన, పంచామృతాభిషేకం, అలంకరణ, నైవేద్యం, తీర్థప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవ ఆరంభ ఉత్సవం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురార్పణ, అఖండ దీపారాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం కన్యాలగ్న అభిజిత్ సుముహూర్తంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత ఉగ్ర నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ, నిత్యహోమం, పూర్ణాహుతి, పల్లకి సేవ, బలిహరణం, తీర్థప్రసాద కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ నిర్వాహకులు భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుని సన్మానించిన ఓగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి..

**చిగురుమామిడి జూన్25 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా నియామకం అయినా ఇందుర్తి గ్రామానికి చెందిన అందే సురేష్ ను ఓగులాపూర్ గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని,పార్టీ నియమించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడితో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన పేదలకు అందించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండ్రా అనిల్,యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కవ్వంపెల్లి రమణ,బద్దం అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్ కోమలకు భారత రాజ్యాంగ పుస్తకం బహుకరణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**



టీజీఎస్ఆర్టీసీలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న కెంసారం కోమలకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు, ఎస్.వరుణ్ కుమార్, భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు. టిజిఎస్ఆర్టిసి ఎస్సి,ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకురాలు, ఆర్టీసీలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న కెంసారపు కోమల, దళిత బహుజన అణగారిన వర్గాల సమస్యలపట్ల అంకితభావంతో పనిచేస్తు దళిత సాహిత్యాన్ని బహుజనులకు పరిచయం చేస్తున్న ఎస్.వరుణ్కుమార్ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెంసారపు కోమలకు భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శులు దాసరి ప్రభు, దుప్పాడ అప్పలరాజు తదితరులున్నారు.

## మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం ఎస్సై శ్రీకాంత్

**గంభీరావుపేట జూన్ 25(జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు గంభీరావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురు వారం ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిమానాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులు కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు అలాగే గంజాయి డ్రగ్స్ మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల వినియోగం రవాణా నిలువ విక్రయం చట్టరీత్య నేరమని ఇటువంటి కార్యక లాపాల పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే పోలీస్ స్టేషన్ నుండి గాంధీ వద్దకు గ్రామంలో ర్యాలీ తీశారు ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ సంతోష్ రెడ్డి ఏఎస్ఐ సతీష్ మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



## మండలంలోని అన్ని గ్రామాలలో సర్ సర్వే ప్రారంభం



**మల్లాపూర్,జూన్25 (జనంసాక్షి)**
మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో సర్ సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి అధికారుల (బి.ఎల్.ఓలు) ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ప్రభుత్వం ఇచ్చిన తేదీల ప్రకారం సర్వేను పూర్తి చేయాలని వారు కోరారుసర్వే ముఖ్య తేదీలు ఇంటింటి సర్వే (బి ఎల్ ఓ ల సందర్శన): 25-06-2026 నుండి 24-07-2026 వరకు, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ: 31-07-2026 అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ: 31-07-2026 నుండి 30-08-2026 వరకు నిర్వహించబడతాయి.

## మండల విద్యాధికారి అంబటి రవీందర్

**ముస్తాబాద్ జూన్ 25 (జనం సాక్షి )**



ముస్తాబాద్ మండల విద్యాధికారి గా అంబటి రవీందర్ బాధ్యతలు స్వీకరణ. ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి కార్యాలయంలో నూతనంగా అంబటి రవీందర్ ఇంచార్జ్ ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచడానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు, అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు . ఈ సందర్భంగా ఎం ఆర్ స్ సిబ్బంది పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు సి ఆర్ పి లు అభినందనలు తెలిపారు.

## ఈనెల 26న హన్మకొండలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం..

### హక్కుల సాధనే లక్ష్యంగా సమావేశమన్న రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సంపత్ కుమార్..



**చిగురుమామిడి జూన్ 25(జనంసాక్షి):**
ప్రభుత్వ ఇంటర్ విద్యా పరిరక్షణ,2023బ్యాచ్ అధ్యాపకుల హక్కుల సాధన కొరకు ఈనెల 26న హన్మకొండలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా ఇంటర్ విద్యలో పనిచేస్తూ ఇంటర్ విద్యా అభివృద్ధికి కళాశాల అభివృద్ధికి తమ శక్తి యుక్తులు కేటాయించి కృషి చేస్తున్నామని తెలిపారు. అనేక ఉద్యమాల తర్వాత 2023లో తమనుక్రమబద్ధీకరించడం జరిగిందని,కానీ కొంతమంది దుష్టశక్తులు కుట్రలు ఫలితంగా తమ ఇంక్రిమెంట్లు విషయంలో ఇతర విషయాల్లో అనేక విధాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని మూడు సంవత్సరాలు నిండినప్పటికీ ఇంతవరకు ప్రొఫెషనరీ డిక్లరేషన్ చేయలేదన్నారు. అదేవిధంగా ఇంటర్ విద్య అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన సూచనల గురించి జూన్ 26న హనుమకొండలో టీజీవో భవనంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475రాష్ట్ర కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పెద్దలు పాల్గొంటారని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ,డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తోపాటు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు,రాష్ట్ర కౌన్సిలర్లు శ్రేయోభిలాషులు పాల్గొంటారని ఈ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా సంపత్ కోరారు.

## అంకం రాహుల్ మృతి/హత్య పై న్యాయ విచారణ జరిపించి వారి కుటుంబానికి న్యాయం చేయాలి

**కోరుట్ల జగిత్యాల జిల్లా జూన్ 25(జనంసాక్షి) :**
అంకం రాహుల్ మృతి/హత్య పై న్యాయ విచారణ జరిపించి వారి కుటుంబానికి న్యాయం చేకూర్చాలని కోరుట్ల పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన కార్యక్రమం జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అంకం రాహుల్ మృతిపై సిబిఐ విచారణ జరిపించి దోషులను శిక్షించి వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ స్వగ్రామం ఐలాపూర్ నుండి మహిళలు, మరియు కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 2000 మంది పాల్గొని రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ ఛ జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్అధ్యక్షతన నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తపు మురళి, ఆప్కో మాజీ చైర్మన్ గడ్డం జగన్నాథం, మెతుకు సత్యం, చిలుక నర్సప్ప బీసీ సంఘాల అధ్యక్షులు దాసు సురేష్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు అంబల్ల సుదర్శన్ పద్మశాలి నాయకులు రాపెల్లి సురేష్, గడ్డం మధు, ఆడెపు మధు, అంబెరి నాగభూషణం, గుంటుక విష్ణు, సాంబార్ ప్రభాకర్, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం కోరుట్ల కార్యవర్గం, యువత కార్యవర్గం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, సురభి నవీన్ కుమార్ వివిధ పార్టీల నాయకులు కొంతం రాజు, అన్నం అనిల్, మచ్చ కవిత, దారిశెట్టి రాజేష్, రాయికల్ పట్టణ పద్మశాలి సంఘ కార్యవర్గం కోరుట్ల మండల వివిధ గ్రామాల పద్మశాలి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చొప్పదండి, జూన్ 25 (జనం సాక్షి):**



చొప్పదండి పట్టణంలోని మర్లవాడ వద్ద బుధవారం రాత్రి ట్రాలీ ఆటో ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆర్నకొండ గ్రామానికి చెందిన గుంట మహేష్ (25 ) బుధవారం రాత్రి తన స్నేహితుడు పెళ్లి భరత్ ముగిసిన అనంతరం రాపల్లి అఖిలేష్, జాప రమేష్ తో కలిసి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ,చొప్పదండి నుండి ధర్మారం వైపు అతివేగంగా వెళ్తున్న టీఎస్ 17 టీ4056 నంబర్ గల ట్రాలీ ఆటో డ్రైవరు అతివేగంగా ,అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి వెనుక నుండి ఢీకొనడంతో మహేష్ ఎగిరి రోడ్డుపై పడి అపస్మారక స్థితిలో వెళ్లిపోయాడు. అతని వెంట ఉన్న స్నేహితులు మోటార్ సైకిల్ పై ఆసుపత్రికి తీసుకువెళ్లే మార్గంలో అంబులెన్స్ రావడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహేష్ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతివేగంతో ,అజాగ్రత్తతో ఆటో నడిపి తన కొడుకు మృతికి కారణమైన ఆటో డ్రైవర్ గుమ్మడి తిరుపతి పై చర్య తీసుకోవాలని మృతుడి తండ్రి బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సర్వే నెంబర్ 402 లోని భూమి మా పట్టా భూమే

## బాధితుడు కాసర్ల లక్ష్మణ నరసింహారెడ్డి..

**ముత్తారం జూన్ 25(జనంసాక్షి)**

మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వర్లపల్లి సర్వే నెంబర్ 402 లోని భూమి తమ వంశపారంపర్యంగా వస్తున్న పట్టా భూమేనని బాధితుడు కాసర్ల లక్ష్మణ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 1950 నుండి ఈ భూమి తమ ఆధీనంలోనే ఉందని, దీనికి సంబంధించి పాత పాస్ పుస్తకాలతో పాటు కొత్త ధరణి పాస్ బుక్ కూడా తమ వద్దే ఉందని ఆయన వివరించారు. 1976 ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం తమ భూమి నుండి 26 ఎకరాల 29 గుంటల అదనపు భూమిని ప్రభుత్వం తీసుకుందని, మిగిలిన 34 ఎకరాల 30 గుంటల భూమి తమ పట్టా ల్యాండ్‌గానే కొనసాగుతోందని తెలిపారు. అయితే, మాన్యువల్ రికార్డులను డిజిటలైజ్ చేసే సమయంలో అధికారులు చేసిన క్లరికల్ పొరపాటు వల్ల మొత్తం 61 ఎకరాల 19 గుంటల భూమిని నిషేధిత జాబితాలో (22ఎ) చేర్చారని వివరించారు. దీనిపై తాము హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏడీ సర్వే విభాగం మరియు తహసీల్దార్ ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సర్వేలలో 34 ఎకరాల 30 గుంటల భూమి స్పష్టంగా తమకు చెందిన పట్టా భూమి అని, ఎలాంటి అభ్యంతరం లేదని నివేదికలు సమర్పించారని స్పష్టం చేశారు. స్థానిక సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి రాజకీయ స్వలాభం కోసం ఇదంతా సీలింగ్ భూమి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రికార్డుల ప్రకారం తాము న్యాయబద్ధంగా ఉన్నామని, కలెక్టర్ డిజిటల్ సంతకంతో ఈ భూమిని 22ఎ జాబితా నుండి తొలగిస్తే తమ సమస్య తీరుతుందని వివరించారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, తమ భూమికి సంబంధించిన అన్ని రికార్డులు పక్కాగా ఉన్నాయని స్పష్టం చేశారు.

# ఈ నెల 27న వరంగల్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



**పెద్దపల్లి,జూన్ 25(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ , స్కిల్ ఇండియా మిషన్, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లివరంగల్ కౌశల్ మహోత్సవం-2026లిజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 27, 2026న వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) ప్రాంగణంలో ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని, దీని ద్వారా సుమారు 5,000కు పైగా ఉద్యోగ ఖాళీలు, డ్యూయల్ స్కిల్లింగ్, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కెరీర్/నైపుణ్యాభివృద్ధి కోర్సుల మార్గదర్శకత్వం లభిస్తాయని, పదవ తరగతి, ఇంటర్మీడియట్, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆసక్తి గల అభ్యర్థులు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 88000 55555 ,8001239626 నంబర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేను ఎలాంటి భూ కబ్జాకు పాల్పడలేదు. కొనుగోలు చేశా..!

- ❑కొందరు కావాలని నాపై ఆరోపణలు చేస్తున్నారు
- ❑ వాస్తవాలుంటే నిరూపించాలి
- ❑ భూ కబ్జా కు పాల్పడవలసిన అవసరం నాకు లేదు
- ❑ ప్రముఖ కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాస్ రెడ్డి



**సుల్తానాబాద్,జూన్ 25(జనంసాక్షి) :**
తాను కనుకుల గ్రామ శివారులోని సర్వే నంబర్ 221/ 2 లో ఎలాంటి భూ కబ్జాకు పాల్పడలేదని, తనకు ఆ అవసరం కూడా లేదని,ఆరోపణలు చేస్తున్న వారు నిరూపించాలని ప్రముఖ కాంట్రాక్టర్ జిల్లా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక విశ్రాంతిభవన ఆవరణలో జిన్న శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో ఇట్టి భూమిని తాను ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేశానని, ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. కావాలని కొన్ని గ్రామాలకు చెందిన రాజకీయ నేతలు తనపై కక్షపూర్వకంగా అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు తప్ప, తనకు భూకబ్జా చేయాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఒకవేళ ఆధారాలు ఉంటే సాక్షాలతో నిరూపించాలని పేర్కొన్నారు. తాను గత 30 సంవత్సరాలుగా, వ్యాపారం కాంట్రాక్టు వృత్తిలో పనిచేస్తూ, ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్నానని పేర్కొన్నారు. అవసరమైతే ప్రజల అవసరాల కోసం భూమిని కూడా ఎన్నో సందర్భాలలో ఇచ్చానని, తాను తొగర్రాయి గ్రామంలో నిర్వహిస్తున్న క్రషర్,వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్న ఆరోపణలు రావడంతో, వేరే చోట భూమిని కొనుగోలు చేసి క్రషర్ నడుపుతున్నానని తెలిపారు. తనపై గత కొంతకాలంగా భూకబ్జాకు పాల్పడ్డాను అన్న ఆరోపణలు వచ్చిన అధికారులు ఎవరూ నన్ను ప్రశ్నించలేదని, గతంలో అధికారులు ఇచ్చిన పత్రాల ఆధారంగానే తాను అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేయించానని దానికి సంబంధించిన డాక్యుమెంట్లను చూపించారు. తాను వ్యక్తిగతంగా ఎవరికి నష్టం చేసే వ్యక్తిని కాదని, సేవా భావంతో మెదిలే వ్యక్తినని, ఇప్పటికైనా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో పొందినటువంటి నూతన పట్టాదారు పాసుపుస్తకాలుతోపాటు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను విలేకరుల సమావేశంలో సమర్పించారు. తాను కొనుగోలు చేసిన భూమిని తన భార్య శ్రీలత పై పట్టాదారు పాసుపుస్తకాలు పొందినట్లు జిన్న శ్రీనివాసరెడ్డి తెలిపారు.



# పెద్దమ్మ తల్లి దయవల్ల నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతోఉండాలి

## - బిజెపి నేత నల్ల మనోహర్ రెడ్డి

**సుల్తానాబాద్,జూన్ 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలు పెద్దమ్మ తల్లి దయవల్ల సుభిక్షంగా సుఖ సంతోషాలతో పాడిపంటలతో కళకళలాడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. గురువారం మండలం లోని అల్లీపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మతల్లి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కోదాటి సాయికిరణ్ ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

తాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు ఆటపాటల ద్వారా అభ్యాసం జరిగేలా అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులకు బాలామృతంతో పాటు అందించాల్సిన అన్ని పౌష్టికాహార పదార్థాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సూచించారు. జూలై 1న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, హాజరు, విద్యాభివృద్ధిపై వారి సూచనలు, సలహాలు స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లల బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి ఎదుగుదలను పర్యవేక్షించాలని, పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కాళిందిని,సీపీడీవోలు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల విడుదల

## ❑ జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద



**పెద్దపల్లి,జూన్ 25(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో 2026 పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి జూన్ 12 వరకు నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో మొత్తం 172 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని, అందులో 160 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని, ఉత్తీర్ణులైన విద్యార్థుల ద్వారా జిల్లాలో ఉత్తీర్ణత శాతం 93.02 శాతంగా నమోదైందని,ఈ ఫలితాలను సాధించడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధన ఉపాధ్యాయులకు,జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు



**సుల్తానాబాద్,జూన్ 25(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ ఆరోవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ గౌతమి వివాహం,కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శివం కన్వెన్షన్ లో గురువారం, జరగగా బాకం సాయికిరణ్ - గౌతమి వివాహ వేడుకలో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు, బిరుదు రాధాకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,కౌన్సిలర్లు పలు గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.





# యూరియా పంపిణీ

**సుల్తానాబాద్,జూన్ 25(జనంసాక్షి) :**
జిల్లా కలెక్టర్,జిల్లా సహకార అధికారి,చింతకుంట విజయరమణ రావు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పర్యవేక్షణలో,ఏక్కడ కూడా రైతులకు యూరియా ఇబ్బంది కావద్దన్న ఉద్దేశంతో అన్ని గ్రామాలలో యూరియాను నిలువ ఉంచడం జరిగినదని యూరియా యాప్ ద్వారా గురువారం మియాపూర్ రైతులకు పంపిణీ చేయడం జరిగిందని చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు, సంఘ సీఈవో వల్ల కొండ రమేష్ తెలిపారు.రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాలలో చిన్నకల్వల, కొదురుపాక, చిన్నబొంకూర్,మియాపూర్,గ్రామాలలో యూరియా అందుబాటులో ఉందని,, రైతు సోదరులు అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసి సహకరించాలని, సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు, సంఘ సీఈవో వల్ల కొండ రమేష్ కోరారు.

## ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియ ను పరిశీలించిన తహసిల్దార్

**సుల్తానాబాద్,జూన్ 25(జనంసాక్షి) :**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా, గురువారం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని సుల్తానాబాద్ తహసిల్దార్ బసిరుద్దీన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణం లోని యాదవ నగర్ పోలింగ్ స్టేషన్ బిఎల్ఓ అరుణ ఇంటింటి కి ఎస్ ఐ ఆర్ ఓటరు సర్వే చేస్తున్న కార్యక్రమాన్ని సుల్తానాబాద్ తాసిల్దార్ బషీరుద్దీన్ స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం జూన్ 25 నుండి జూలై 24 వరకు నిర్వహించేందుకు తలపెట్టిన అర్హులైన పౌరులను ఓటరు జాబితాలో చేర్చి అనర్హులను జాబితాలో లేకుండా ఉండేందుకు ఎన్యు మేరేషన్ ఫారంలో ఓటర్ల వివరాలను తెలియజేయాలని సుల్తానాబాద్ తాసిల్దార్ బషీరుద్దీన్ అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బి ఎల్ వో లు సమర్థవంతంగా పనిచేయాలని తహసిల్దారు బసిరుద్దీన్ అన్నారు.తహసిల్దార్ వెంట సుల్తానాబాద్ జిపిఓ మహేందర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ తహసిల్దార్ బషీరుద్దీన్ మండలంలోని సుద్దాల రేగడి మద్దికుంట తదితర గ్రామాలలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేను పరిశీలించారు.



# 52వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ మహంకాళి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి:
ఇంటి ముందుకు వచ్చే మునిసిపల్ వాహనానికి చెత్త అందించడంతో పాటు ప్రతి నెలా యాభయ్ రూపాయలు వారికి చెల్లించి సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు.వార్డు సందర్శనలో భాగంగా గురువారం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజుతో కలిసి 52వ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో, కాలువల్లో చెత్త వేసిన వారికి రూ. 500జరిమానా విధింపు ప్రక్రియ ప్రారంభిస్తున్నామని అన్నారు.జరిమానా బారిన పడకుండా నెలకు కేవలం రూ.50 చెల్లిస్తే నెల రోజుల పాటు మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది చెత్త ఇంటి ముందుకు వచ్చి తీసుకువెళతారని అన్నారు.ప్రతి గృహస్తు తప్పకుండా రూ.50చెల్లించి సహకరించాలని అన్నారు. చెత్త మునిసిపల్ సిబ్బందికి ఇవ్వకుండా ఆరు బయట పడవేసే వారి ఫోటో తీసి మున్సిపల్ సిబ్బందికి పంపిస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.తరచుగా ఇదే పునరావృతమైతే వారికి మునిసిపల్ సేవలు కూడా నిలిపివేస్తామని అన్నారు.ఎంఎల్ఏ ఆశయాలకు అనుగుణంగా రామగుండంను స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దడానికి చెత్త మునిసిపల్ వాహనాలకు అందించి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులు, రోడ్ల మీదకు వచ్చిన చెట్ల కొమ్మలు తొలగించారు.మేయర్ ఆదేశాల మేరకు ఆర్‌పిలు, అంగన్ వాడీ కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ చెత్త బయట వేయవద్దని గృహస్థులను కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్,టిపిఎస్ నవీన్, ఎఇ మనోజ్, సానిటరి ఇన్‌స్పెక్టర్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి అద్వైత్..

**అంతర్గాం, జనంసాక్షి:**



తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ (టీఎంయూఎన్) కార్యక్రమంలో డెలిగేట్ విభాగంలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించి రామగుండం మోడల్ పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ బహుమతిని పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ చేతులమీదుగా అందుకోవడం మరింత విశేషం.అద్వైత్‌కు హృదయపూర్వక అభినందలు తెలిపారు.భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని ప్రిన్సిపాల్ పి.సదానందం తెలిపారు.



## మడేలేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి

**ఎలిగేడు,జూన్ 25(జనంసాక్షి) :**
మండల 7కేంద్రంలో గురువారం నిర్వహించిన శ్రీ మడేలేశ్వర స్వామి బోనాల ఉత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నల్ల మనోహర్ రెడ్డి.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు,పార్టీ కార్యకర్తలు,భక్తులు,గ్రామ పెద్దలు,యువకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని పరిశీలించిన వార్డు కౌన్సిలర్లు



**సుల్తానాబాద్,జూన్ 25(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని ఐదు తొమ్మిది వార్డుల పరిధిలోగల మజీద్ మూలమలుపు చౌరస్తా,రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమాన్ని,గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు,మున్సిపల్ చైర్మన్,బిరుదు రాధాకృష్ణ,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ల ఆదేశాల మేరకు పరిశీలించినట్లు ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఐదవ వార్డు కౌన్సిలర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ పరిశీలించారు.అంతేకాకుండా సంబంధిత,ఆ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ఇంటి యజమానులతో చర్చించి, రోడ్డు వెడల్పు కార్యక్రమానికి సహకరించాలని కోరగా,వారు సానుకూలంగా స్పందించినట్లు కౌన్సిలర్లు తెలిపారు. మజీద్ మూలమలుపు వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడంతో గత కొంతకాలంగా కదంబాపూర్, తొగర్రాయి,గ్రానైట్ క్వారీల నుండి వస్తున్న లారీలతో రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా ఎన్నో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారడంతో, అభివృద్ధి ప్రదాత, పెద్దపల్లి ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు శాశ్వత నివారణ చర్యల్లో భాగంగా రోడ్డు వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేయించినట్లు కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్ తొర్రికొండ ప్రభాకర్ , గ రిగే శోభారాణి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వారు తెలిపారు.ఈ రోడ్డు వెడల్పు కార్యక్రమం ద్వారా ప్రమాదాలు నివారించడమే కాకుండా ప్రజలకు ప్రయాణికులకు ఉపశమనం అవుతుందని వారు తమ ఆశా భావాలను వ్యక్తం చేశారు.

# సింగరేణి కార్మికుల 31 డిమాండ్లపై హైద్రాబాద్‌లో సుదీర్ఘ చర్చలు..

**- 10 లోపు పరిష్కారం చేయాలని యాజమాన్యంకు ఏఎల్‌సీ డాక్టర్ శాశ్వతిరథ్..**

**- సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె అనివార్యం:ఏఐటీయూసీ హెచ్చరిక..**

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, పెండింగ్ డిమాండ్లు, ఉద్యోగ భద్రత, సంక్షేమ అంశాల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఈనెల 8వ తేదీన యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసిన విషయం తెలిసిందే.కార్మికుల న్యాయమైన 31 డిమాండ్లపై స్పందించిన రీజినల్ లేబర్ కమిషనర్, హైదరాబాద్‌లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డాక్టర్ శాశ్వతి రథ్ సమక్షంలో గురువారం సుదీర్ఘ చర్చలు జరిగాయి.ఉదయం ప్రారంభమైన ఈ చర్చల్లో కార్మికుల సమస్యలు, యాజమాన్య వైఖరి,పెండింగ్ అంశాలు, అమలు కాని ఒప్పందాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.కార్మికుల తరపున ఏఐటీయూసీ నాయకులు సమస్యల తీవ్రతను, వాటి ప్రభావాన్ని వివరంగా వివరించారు.యాజమాన్యం తన అభిప్రాయాలను వెల్లడించింది.ఇరుపక్షాల వాదనలు విన్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డాక్టర్ శాశ్వతి రథ్, యాజమాన్యం,గుర్తింపు సంఘం పరస్పర చర్చల ద్వారా కార్మికుల ప్రధాన డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.జూలై 10వ తేదీలోపు సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించాలని, పరిష్కారం కాని పక్షంలో అదే రోజు మళ్లీ చర్చలకు పిలుస్తామని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే సమ్మె తప్పదని ఏఐటీయూసీ నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత ఉధృతమైన పోరాటాలకు సిద్ధమవుతామని వారు ప్రకటించారు. చర్చల్లో పాల్గొన్న వారిలో ఏఐటీయూసీ తరపున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కే. సారయ్య పాల్గొన్నారు. యాజమాన్యం తరపున ఏజీఎం పర్సనల్ అజయ్ కుమార్ హాజరయ్యారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారమే లక్ష్యమని గుర్తింపు సంఘం స్పష్టం చేసింది.

## లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

అంతర్గాం, జనంసాక్షి:
పాలకుర్తి మాజీ సర్పంచ్ ఆసం లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆసం లింగయ్య గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన మరణం గ్రామానికి తీరని లోటని అన్నారు.కుటుంబ సభ్యులు ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్

## కొమ్ము రాంబాబు యాదవ్



**ఎండపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి:** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. గాంధీ భవన్ సాక్షిగా జీవో నం.46ను సవరించి ఉద్యోగ అవకాశాల్లో వయోపరిమితి పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆ విషయాన్ని ప్రస్తావించడం లేదన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువత సమస్యలను పట్టించుకోవడం లేదని రాంబాబు యాదవ్ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ, స్వగ్రామాలకు దూరంగా పట్టణాల్లో అద్దె గదుల్లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షలకు పైగా నిరుద్యోగులు ఉన్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని కొమ్ము రాంబాబు యాదవ్ స్పష్టం చేశారు.

# కథలాపూర్ ఎమ్మార్వో తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**కథలాపూర్ జూన్ 25 ( జనంసాక్షి)** జిల్లా కలెక్టర్ గురువారం రోజున రాజన్న సిరిసిల్ల ఎస్ ఐ ఆర్ ఎనిమిరేషన్ ఫామ్స్ డిస్ట్రిబ్యూషన్ పై బి ఎల్ఓ సూపర్వైజర్ మరియు తహశిల్దార్ కథలాపూర్ కు వీడియో కన్ఫెరన్స్ ద్వారా మీటింగ్ తీసుకోవడం జరిగినది, ఇట్టి మీటింగ్ 25 జూన్ 2026 నుండి 30 జూన్ 2026 వరకు బి ఎల్ ఓ లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలనీ బి ఎల్ ఓ లకు తెలిపినారు, పూర్తి చేసిన ఫారాలను నిర్ణీత గడువులోగా సంబంధిత బి ఎల్ ఓ వోటర్ ఇంటికి ఫారాలను తిసోవాలని తెలిపినారు. ఇట్టి మీటింగ్ లో కథలాపూర్ మండల బిఎల్ ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ కిరణ్, రవీందర్, యం.డి. సోహైల్, గజేందర్ డ ప్రశాంత్ మరియు తహసిల్దార్ గుగ్గిల రమేష్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల బారినపడిన బాధితులను పరామర్శించిన డీసీపీ. బి .రామ్ రెడ్డి

## డీ-అడిక్షన్ సెంటర్‌లో ఆటవస్తువుల పంపిణీ

**పెద్దపల్లి,జూన్ 25(జనంసాక్షి) :** గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన బాధితులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడం,వారి మానసిక స్థితి, ప్రవర్తనలో సానుకూల మార్పులు తీసుకురావడం లక్ష్యంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీ-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి,వారికి అందుతున్న వైద్య సేవలు,చికిత్స పురోగతి గురించి వైద్యులు,సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వ్యక్తులు తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా అవసరమైన వైద్య, మానసిక,సామాజిక సహాయాన్ని అందించేందుకు పోలీసులు,వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చికిత్స పొందుతున్న బాధితుల కాలక్షేపం, మానసిక ఉల్లాసం, ఆలోచనా విధానంలో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అందించిన క్యారమ్ బోర్డులు,చెస్ బోర్డులు తదితర ఆటవస్తువులను డీసీపీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గంజాయి,ఇతర మత్తు పదార్థాల వ్యసనం నుంచి పూర్తిగా బయటపడేందుకు వైద్య చికిత్సతో పాటు మానసిక ప్రోత్సాహం,కుటుంబ సభ్యుల సహకారం,సమాజం నుంచి నిరంతర మద్దతు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. వ్యసనానికి గురైన వారిని చిన్నచూపు చూడకుండా,వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.




# కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్‌పై హత్యాయత్నం కేసు ఛేదన

## రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని భగ్నం చేసిన కరీంనగర్-3వ పట్టణ పోలీసులు



**కరీంనగర్ టౌన్, జూన్ 25 ( జనంసాక్షి)** కరీంనగర్ 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్‌పై జరిగిన హత్యాయత్నం కేసును కరీంనగర్-3వ పట్టణ పోలీసులు విజయవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. తొలుత సాధారణ రోడ్డు ప్రమాదంగా కనిపించిన ఈ ఘటన వెనుక పూర్వ వైరం కారణంగా పథకం ప్రకారం జరిగిన హత్యాయత్నం ఉన్నట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 17వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో కిసాన్‌నగర్‌లోని రామనయ్య టిఫిన్ సెంటర్ సమీపంలో కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తన మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్తున్నారు. ఈ సమయంలో వెనుక నుంచి వచ్చిన తెలుపు రంగు కారు ఆయన వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వేణు ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. మొదట ఈ సంఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించే ప్రయత్నం జరిగినప్పటికీ, పోలీసులు అనుమానాస్పద అంశాలను గుర్తించి లోతైన దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషించిన పోలీసులు, కారు కదలికలు మరియు సంఘటన జరిగిన తీరులో అనుమానాస్పద అంశాలను గుర్తించారు. అనంతరం సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాక్ష్యాలను సమన్వయం చేస్తూ దర్యాప్తు కొనసాగించారు. దర్యాప్తులో ప్రధాన నిందితులైన సుంచు కిషోర్ మరియు సుద్దాల ప్రణయ్ అలియాస్ జానీలు పూర్వ వైరం కారణంగా సోమిడి వేణు ప్రసాద్‌ను హత్య చేయాలని ముందుగానే కుట్ర పన్నినట్లు తేలింది. బాధితుడి రోజువారీ కదలికలను గమనించిన నిందితులు, జూన్ 17 రాత్రి అతడిని వెంబడించి, టయోటా గ్లాంజా కారుతో ఉద్దేశపూర్వకంగా వెనుక నుంచి బలంగా ఢీకొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఢీకొట్టిన తర్వాత వేణు ప్రసాద్ మరణించాడని భావించి ఇద్దరూ అక్కడి నుంచి పరారైనట్లు విచారణలో వెల్లడైంది. విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 24న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి హత్యాయత్నానికి ఉపయోగించిన టయోటా గ్లాంజా కారుతో పాటు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుల్లో సుంచు కిషోర్ (32) కరీంనగర్ ఖర్కానా గడ్డకు చెందిన కూరగాయల వ్యాపారి కాగా, సుద్దాల ప్రణయ్ అలియాస్ జానీ (26) కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ కేసులో నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 109 రీడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు కరీంనగర్-3వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల్ తెలిపారు. రోడ్డు ప్రమాదంగా కనిపించిన ఘటన వెనుక ఉన్న కుట్రను సాంకేతిక ఆధారాలతో వెలికితీసి కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అధికారులు అభినందించారు.

## ఎమర్జెన్సీ నుంచి ఆపరేషన్ కగార్ వరకు

# పౌరహక్కుల ఉల్లంఘనే

## పౌరహక్కుల సంఘం రౌండ్ టేబుల్ సమావేశం



**పెద్దపల్లి,జూన్ 25(జనంసాక్షి) :** 1975లో విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని,పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందిరా ఎమర్జెన్సీ నుండి మోడీ ఆపరేషన్ కగార్ వరకు-పౌరహక్కుల ఉల్లంఘనలు అనే అంశంపై జరిగిన ఈ సమావేశానికి పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ 1975 నాటి ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని పేర్కొంటూ,అప్పట్లో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసి,వేలాది మంది రాజకీయ నాయకులు,కార్యకర్తలను జైలుపాలు చేసిన ఘటనలను గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో అటువంటి నిర్బంధ ధోరణులే భిన్న రూపాల్లో కొనసాగుతున్నాయని,కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేస్తూ,భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసేవారిని దేశద్రోహులుగా,ఉగ్రవాదులుగా ముద్రవేస్తూ అణచివేస్తోందని వారు విమర్శించారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో చేపట్టిన సైనిక చర్యలు స్థానిక ప్రజల రాజ్యాంగబద్ధ హక్కులను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని వారు మండిపడ్డారు. దేశంలో దళితులు, ఆదివాసీలు,మైనారిటీలు మరియు మహిళలపై పెరుగుతున్న దాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన వక్తలు, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,ప్రజలు,మేధావులు, విద్యార్థి, యువజన మరియు మహిళా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం,రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న,పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్,సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి అశోక్,జిల్లా కమిటీ సభ్యులు అంజన్న,సీఎల్సీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిరాజుల సంపత్,జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్,బండారి రాజలింగు,టీపీఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జైపాల్ సింగ్,సామాజిక ఉద్యమకారులు ఎరుకల రాజన్న,ప్రజా సంఘాల నాయకులు రామిల్ల బాపు, యాదన్న,సమ్మన్న,దస్తగిరి,శంకరయ్య, పొలాస సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

### విద్యాశాఖ కమిషనర్ కు విన్నవించిన నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25 జనంసాక్షి:** ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని కోరుతూ నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ యోగితా రాణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుని నమ్ముకొని 95% జర్నలిస్టులు వేతనాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్నారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నత విద్య కల్పించడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కావున ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేలా కృషి చేయాలని కోరుతున్నామన్నారు. జర్నలిస్టుల కోరిక మేరకు విద్యాశాఖ కమిషనర్ యోగిత రాణ సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చి సంబంధిత కలెక్టర్కు, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సీ ఫారం అంగన్వాడి కేంద్రానికి ఉచిత విద్యుత్ ను అందించిన విద్యుత్ అధికారులు

**ఎడపల్లి, జూన్ 25 ( జనంసాక్షి ) :** ప్రభుత్వం గ్రామాలలో, పట్టణాల్లో గల అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు గురువారం మేడిపల్లి మండలం ఎం ఎస్ సి ఫారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి ఉచిత విద్యుత్ ను విద్యుత్ అధికారులు అందించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏడిఈ కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్ మాట్లాడుతూ, మొదటి విడతలో బోధన్ డివిజన్ లోని 129 విద్యుత్ సరఫరా లేని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. సిఎండి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు రెండో విడతలో బోధన్ డివిజన్ లో 78 విద్యుత్ సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ సరఫరాను చేయడానికి మీటర్లు ఫిక్స్ అమర్చడం ప్రారంభమైందన్నారు. చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో మెరుగైన వాతావరణం కల్పించడానికి విద్యుత్ సౌకర్యం విద్యుత్ సంస్థ ద్వారా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. దీంతో చిన్నారులకు ఉక్కపోతతో ఉపశమనం లభించనుందని, ఈ ఉచిత విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వ స్వంత భవనాలలో పాటు రెంట్ ఫ్రీ భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు సైతం ఉచిత విద్యుత్ మీటర్లు కనెక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏడిఈ కన్స్ట్రక్షన్ నిజామాబాద్ తోట రాజశేఖర్ తెలిపారు. అందులో భాగంగా ఎంఎస్సీ ఫారంలోని అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ నోముల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో విద్యుత్ మీటరు కనెక్షన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఎడపల్లి ఏఈ కిషోర్, అంగన్వాడీ టీచర్ సుప్రియ, స్థానిక సిబ్బంది ఉన్నారు.



## భారీ వర్షానికి ఇల్లు కోల్పోయిన ఆసం సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర రామ సుధాకర్ రావు

**ధర్మపురి జగిత్యాల జిల్లా జూన్ 25 (జనంసాక్షి):** మొన్నటి భారీ వర్షానికి ఇల్లు కోల్పోయిన బీజేపీ కార్యకర్త ఆసం సురేష్ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర రామ సుధాకర్ రావు, తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని దామెర రామ సుధాకర్ రావు గారు హామీ ఇచ్చారు. వారి వెంట బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, బీజేవైఎం జిల్లా కార్యక్రమాల కో-కన్వీనర్ పూదరి పవన్, బీజేవైఎం పట్టణ నాయకులు మండలోజు సూరజ్ , సోమిశెట్టి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.





## ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి (ప్రతినిధిజూన్ 25 (జనం సాక్షి)** మున్సిపల్ చైర్పర్సన్ స్వయంగా స్వీయ ధ్రువీకరణస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఒజూవఇతిజీఔ ఎనిబివనిబతిలవ ఖీవలతిబతినీని) ప్రక్రియలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తన స్వగృహంలో స్వయంగా స్వీయ ధ్రువీకరణ చేసుకున్నారు. అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటర్ జాబితా సవరణ కొరకు బూత్ లెవెల్ అధికారులు (ఒఆఒ) ప్రతి ఇంటికి వస్తారని, ప్రజలందరూ వారికి సహకరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల కమిషన్ చేపడుతున్న ప్రక్రియ ఇది. కాబట్టి ప్రజలందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలి. ఈ ప్రక్రియ ద్వారానే ఓటర్ జాబితా సక్రమంగా, ఎలాంటి తప్పులు లేకుండా వెలువడే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ స్రవంతి, బాలరాజు, శైలజ, నాగరాజు, సుధీర్ రెడ్డి, దిలీప్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసి ఉపాధ్యక్షుడు

**ముత్తారం జూన్ 25(జనంసాక్షి)** ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ తాని ప్రభాకర్ సోదరుడి కుమారుడు రాకేష్- రవళి వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తారం మాజీ జడ్పీటీసి చొప్పరి సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గడ్కోల్‌లో సర్పంచ్‌కు ఈఎఫ్ ఫారాల అందజేత

### ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి శ్రీకారం



**సిరికొండ జూన్ 25 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈఎఫ్ (ఇనిబీఎవతీజీబితినీని ఈనీతీఎబ) ఫారాలను గ్రామ సర్పంచ్ సాంద్రలత శంకర్‌కు బీఎల్ఓలు మరియు వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలు సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి అర్హ ఓటరికి ఈఎఫ్ ఫారాలు చేరేలా చర్యలు చేపట్టాలని, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఓటరు జాబితాను కచ్చితత్వంతో రూపొందించేందుకు బీఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో త్రాగునీటి సమస్యపై సీపీఐ ధర్నా

### ఎల్ఎండీ నీటిని ప్రక్క జిల్లాలకు తరలిస్తే కరీంనగర్ ప్రజలకు కన్నీళ్లేనా?: పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్, జూన్ 25 ( జనంసాక్షి)** కరీంనగర్‌లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల చెరువులు, కుంటలను కబ్జాల నుంచి రక్షించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో గురువారం నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ)లో తగినంత నీరు ఉన్నప్పటికీ కరీంనగర్ ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యామ్ నీటిని ప్రక్క జిల్లాలకు తరలిస్తుండగా, స్థానిక ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎండాకాలంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం, బోర్లలో నీరు లేకపోవడం వల్ల ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం లోపించిందని పంజాల శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ ప్రజల దాహార్తి తీర్చే నాయకత్వం కరువైందని ఆరోపించారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల చెరువులు, కుంటలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చెరువులు, కుంటల ఆక్రమణలను వెంటనే అడ్డుకోవాలని, లేకపోతే సీపీఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా సందర్భంగా ఖాళీ బిందెలతో వినూత్న నిరసన చేపట్టిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు సీపీఐ నాయకులను అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టె అంజలి, మచ్చ రమేష్, బాకం ఆంజనేయులు, గామినేని సత్యం, చెంచల మురళి, నగునూరి రమేష్, కాల్వ శ్రీనివాస్, ఈ. భారతి, కేంసారం శ్రీనివాస్, అల్లేపు రాజు, నునావత్ శ్రీనివాస్, మామిడిపల్లి హేమంత్ కుమార్, మమత, స్రవంతి, దానవేణి రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.






# వీణవంక విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి :ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక జూన్ 25 (జనం సాక్షి)**

వీణవంక విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు. వీణవంక మండల కేంద్రంలోని కేరళ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ..గంజాయి, డ్రగ్స్,ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థి దశ అనేది జీవితానికి ఎంతో కీలకమైందని ఈ సమయంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడితే బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు సమాజంలోజరుగుతున్న మంచి చెడులను గమనిస్తూ మెలకువలతో ముందుకు వెళ్లాలని అన్నారు.నేటి యువతరం చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని వారన్నారు. విద్యార్థులు మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాలకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఎస్ఐ ఆవుల తిరుపతి.వారి వెంట పాఠశాల ఉపాధ్యాయులు,నాయకులు,గ్రామ ప్రజలు విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం

## మెట్ పల్లి సీఐ సురేష్ బాబు




**మెట్ పల్లి, జూన్ 25 (జనంసాక్షి)**

పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారు ఎలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటున్నారో ఎప్పటికప్పుడు గమనించాలని మెట్‌పల్లి సిఐ సురేష్ బాబు సూచించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొంతమంది యువత వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువతను ఉన్నత లక్ష్యాల సాధనకు దూరం చేస్తోందని అన్నారు. పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు, వారి రోజువారీ అలవాట్లు ఎలా ఉన్నాయనే విషయాలను తల్లిదండ్రులు గమనిస్తూ, అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. గంజాయి వ్యసనం కారణంగా రేపటి యువత నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సీఐ సురేష్ బాబు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గంజాయి రవాణా, విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయిని పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. గంజాయి నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసి నిఘా చర్యలను ముమ్మరం చేసిందని సిఐ సురేష్ బాబు తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.



# రైతులకు సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ

**సదాశివనగర్, జూన్25 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు 100 శాతం సబ్సిడీపై కంది విత్తనాలను పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఏవో ప్రజాపతితో కలిసి రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందజేస్తోందన్నారు. రైతులు అందించిన విత్తనాలను సకాలంలో విత్తి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కంది సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం పొందే అవకాశముందని తెలిపారు. వర్షాధార ప్రాంతాల్లో కంది సాగు రైతులకు లాభదాయకమని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సాగు చేపట్టాలని కోరారు. రైతులు విత్తనాల ఎంపిక, విత్తే విధానం, ఎరువుల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను తరిమికొడదాం : డి.ఎస్.పి,నాగేంద్రచారి

**సిరిసిల్ల టౌన్ జూన్ 26 (జనంసాక్షి)**

"డ్రగ్స్ ఫ్రీ సిరిసిల్ల" లక్ష్యంగా యువత ముందుకు రావాలని డి.ఎస్.పి నాగేంద్ర చారి పిలుపునిచ్చారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద "మన ఊరు నుండి డ్రగ్స్‌ను తరిమికొడదాం" అనే నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కోసం సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె. నాగేంద్రచారి మాట్లాడుతూ, "డ్రగ్స్ ఫ్రీ సిరిసిల్ల" లక్ష్యంగా యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన అన్నారు. సరదా, ఒత్తిడి, చెడు స్నేహాలు, తప్పుదారి పట్టించే అలవాట్లు యువతను డ్రగ్స్ వైపు నెడుతున్నాయని, అలాంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి వారిని సరైన దిశగా నడిపించడం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజంలోని బాధ్యతగల ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల మానసిక ఆరోగ్య సమస్యలు, శారీరక దుష్ప్రభావాలు, ఆర్థిక నష్టాలు, నేరప్రవృత్తులు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం కేవలం పోలీసుల చర్యలు మాత్రమే కాకుండా ప్రజల సహకారం, నిరంతర అవగాహన, యువతలో సానుకూల జీవన విలువలు పెంపొందించడం చాలా అవసరమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సిగ్నేచర్ క్యాంప్ లో యువత, విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ కె.పున్నంచందర్, మున్సిపల్ కౌన్సిలర్ బుర్ర నారాయణ గౌడ్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, అడ్వకేట్ దాసరి తిరుమల, సంస్థ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో భాగంగా ఇంటింటికీ సర్వే ఫారాల పంపిణీ

**సిరికొండ జూన్ 25 (జనం సాక్షి):**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్, పోతునూర్ గ్రామాల్లో బుధవారం ఓటరు సర్వే ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలుసుకుని ఓటరు సర్వే ఫారాలను అందజేశారు.ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్హులైన కొత్త ఓటర్ల వివరాలు నమోదు చేయడం, ఇప్పటికే ఉన్న ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు చేయడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను తొలగించడం వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైన సమాచారం అందించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ (డీటీ) గంగాధర్, చిన్న వాల్గొట్ బీఎల్‌వో ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి శరణ్య, గ్రామ పాలనాధికారి నవీన్ పాల్గొని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని ఫారాల ప్రాముఖ్యతను వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడు భాగస్వామి కావాలని, ఓటరు జాబితాలో సరైన వివరాలు ఉండటం అత్యంత ముఖ్యమని తెలిపారు.గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమానికి సహకరిస్తూ ఫారాలను స్వీకరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఎన్నికల అవగాహన పెరగడంతో పాటు ఓటరు నమోదు ప్రక్రియ మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని తెలిపారు.

